# విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 243 | ఆదివారం 30-03-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

**హైదరాబాద్, మార్చి28:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఐన్యూస్ ఎండీ శ్రవణ్‌కుమార్ మొన్నటి వరకు విదేశాల్లో ఉండి విచారణకు హాజరు కాలేదు. ఈక్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవగా కోర్టు మంజూరు చేసింది. ఈక్రమంలో దేశానికి వచ్చిన ఆయనను పోలీసులు విచారించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. 2 గంటలుగా శ్రవణ్ రావును విచారించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో శ్రవణ్ రావుకు ఉన్న సంబంధాలపై ఆరా తీసింది. ఎన్నికల సమయంలో కొందరు కీలక రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేయాలనే ఆదేశాలు ఎవరి ద్వారా వచ్చేవి అని శ్రవణ్‌ను పోలీసులు ప్రశ్నించినట్టుగా తెలిసింది. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు స్వాధీనం వెనుక అప్పటి టాస్క్‌ఫోర్స్‌ను మీరు అప్రమత్తం చేశారా.. విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరికరాలు కొనుగోలు చేశారా.. ఆ ఆదేశాలు మీకు ఇచ్చింది ఎవరు.. అని ప్రశ్నలు అని ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.

## నాగర్‌కర్నూల్ ర్యాగింగ్ కలకలం

నాగర్‌కర్నూల్, మార్చి29:



ర్యాగింగ్‌పై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొన్నిచోట్ల ర్యాగింగ్‌లకు పాల్పడుతూనే ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే ఈ నెల 25న రాజస్థాన్‌కు చెందిన మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. అతని సెల్‌ఫోన్ తీసుకుని వీడియోలు సెండ్ చేసుకున్నారని అనంతరం తనపై దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో బాధిత విద్యార్థి ఫిర్యాదు చేశారు. ఈ ర్యాగింగ్ ఘటనపై కాలేజీ వైస్ ప్రిన్స్‌పాల్ సుగుణ స్పందించారు. ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు. వచ్చేనెల 2న వారితో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించామని, మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రిన్స్‌పాల్ సుగుణ తెలిపారు. తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో ఫస్టియర్ ఇయర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. అతనిపై వికృత చేష్టలకు పాల్పడ్డారు. దీనిపై బాధిత విద్యార్థి కాలేజీ ప్రిన్స్‌పాల్, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మెడికల్ కాలేజీల్లో చాలా వరకు జరుగుతున్నాయి. అయితే బయటకు రావడంలేదు.

# పదేళ్లు కొడంగల్‌కే సీఎం సీటు

- దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- భూములు కోల్పోయిన కుటుంబాలకు 2 ఉద్యోగాలు
- అంబేద్కర్‌ను అవమానించిన షా
- బీసీలకు బీజేపీ వ్యతిరేకం
- హిందూ ముస్లింలు ఏకమై దేశాన్ని కాపాడాలి: సీఎం రేవంత్
- కొడంగల్‌లో ముఖ్యమంత్రి పర్యటన





**కొడంగల్/వికారాబాద్, మార్చి 29:** రాష్ట్ర ముఖ్యమంత్రి కుర్చీ.. పదేళ్లపాటు కొడంగల్‌కే ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్లలో కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదుద్దుతానన్నారు. పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు ఎకరాకు రూ.20 లక్షలు, 150 గజాల ఇంటిస్థలంతోపాటు కుటుంబంలో ఇద్దరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రూ.10 వేల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వచ్చే ఐదేళ్లలో మరో రూ.10 వేల కోట్ల పనులు చేపడతామని చెప్పారు. శనివారం తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం పర్యటించారు. సాయంత్రం కొడంగల్‌లోని శ్రీ మహాలక్ష్మీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక ముస్లింలకు సీఎం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం రాత్రి కొడంగల్‌లోని తన నివాసంలో నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో రేవంత్ మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంటు సాక్షిగా బీఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా, మహాత్మాగాంధీని చంపిన వారిని ప్రోత్సహించేలా మాట్లాడడం దారుణమన్నారు. వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సమావేశాలు నిర్వహించి ఆయన స్ఫూర్తి చాటాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. కొడంగల్ ప్రాంత ప్రజలు ఇచ్చిన శక్తితోనే తాను ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీకి వస్తే కొడంగల్ వ్యక్తిగా తాను మాట్లాడితే మాట పడాల్సి వస్తుందనే మాజీ సీఎం కేసీఆర్ సభకు రావడం లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తరఫున అసెంబ్లీకి వచ్చిన వారికి ఓనమాలు కూడా రావని అన్నారు. సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్‌కు రావడంతో కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. కొడంగల్‌ను ఎలాగైనా దెబ్బతీయాలనే లక్ష్యంతో రైతులను రెచ్చగొట్టి పరిశ్రమలను అడ్డుకునేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీఎం హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి తెలంగాణను కాపాడుకునే బాధ్యతను తాను తీసుకుంటానని, కొడంగల్ ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు. తనను లగచర్లకు వెళ్లాలంటూ అసెంబ్లీలో కేటీఆర్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, త్వరలోనే లగచర్లలో సమావేశం నిర్వహించి రైతులతో మాట్లాడతానన్నారు. కొడంగల్ ప్రాంతంలో ఎకరా భూమి ధర కోటి రూపాయల వరకు పెరగడమే తన ఆకాంక్ష అని ప్రకటించారు "నేను ఉన్నంతవరకు కొడంగల్‌లో అభివృద్ధి పనుల కోసం మీరు ఎవరి వద్దకో వెళ్లి బిక్షం అడగాల్సిన పనిలేదు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయి. పనుల కోసం మీరు హైదరాబాద్‌కు రావాల్సిన పని లేదు. చిట్టీ రాసి పంపిస్తే 24 గంటల్లో నేనే వచ్చి కొడంగల్‌కు ఏ పనులు కావాలో అవన్నీ పూర్తి చేయిస్తాను" ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సందర్భంగా వారినుద్దేశించి సీఎం మాట్లాడారు. గత 15 ఏళ్లుగా మంచికి, చెడుకు ఇక్కడి ముస్లింలు తనకు అండగా ఉన్నారని తెలిపారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**సూర్యాపేట,మార్చి29:** సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే నని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా

- జీతాలివ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
- ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
- విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**విజయవాడ,మార్చి29:** ఫ్రీ పథకాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెలంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచించాలి.

## మరోసారి మల్లారెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు

- ఓ ఈవెంట్‌లో హీరోయిన్‌పై అసభ్యకర కామెంట్
- మండిపడుతున్న పలువురు



**హైదరాబాద్, మార్చి29:** బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎప్పుడు ఏదోఒక సంచలన వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలోనే ఓ సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లిన మల్లారెడ్డి హీరోయిన్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. హీరోయిన్ పేరు కసీ కపూర్ అంట.. ఆమె మాత్రం కసికసిగా ఉందంటూ నోరు పారేసుకున్నారు. మల్లారెడ్డి వ్యాఖ్యలతో ఈవెంట్‌కి వచ్చిన ప్రేక్షకులంతా పగలపడి మరీ నవ్వారు. ఆ సినిమా హీరో సైతం నవ్వేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. మల్లారెడ్డి వ్యాఖ్యలపై మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగానూ పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. చట్టసభల్లో ఉండే వ్యక్తులు మహిళల గురించి ఇలా మాట్లాడడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. మల్లారెడ్డి నోరు జారడం కొత్తేమీ కాదంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని నిర్వాహకులు స్టేజ్ పైకి ఆహ్వానించారు. స్టేజ్ పైకి వెళ్లిన ఆయన మైక్ తీసుకుని మాట్లాడడం ప్రారంభించారు. హీరోయిన్ ప్రస్తావన వచ్చినప్పుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. "హీరోయిన్ పేరు కసీ కపూర్ అంట.. కసికసిగా ఉంది. ఈ సినిమా హీరో మా స్టూడెంట్. మా స్టూడెంట్ హీరో కావడం సంతోషంగా ఉంద న్నారు. అతను ఇక్కడే చదివాడు, ఇక్కడే హీరో అయ్యాడు, ఇక్కడే సినిమా ప్రమోషన్ కూడా జరుగుతుండటం చాలా సంతోషమని పేర్కొన్నారు.

## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

- సిఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ
- నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి




**సిమ్లా,మార్చి29:** తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది.హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోంద న్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు.ఈ ఒప్పందం ద్వారా ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది.

# ప్రకృతి పాడే వసంత గానం ఉగాది పండుగ

**వేప పువ్వుపచ్చడి విశిష్టత జీవిత పరమార్థం - ఉగాది శుభ ముహూర్తం ప్రాముఖ్యత**

**తొవ్వ, కేసముద్రం, మార్చి 29:**



ఉగాది అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగువారి పండుగ తెలుగు సంవత్సరం ఉగాది నుంచే ప్రారంభమవుతుంది కాబట్టి ఇది తెలుగువారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది చైత్ర శుద్ధ పాడ్యమినాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఈ కొత్త సంవత్సరములో రాశి ఫలాలు, గ్రహ స్థితులు, ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహశాంతిలు వంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచాంగ శ్రవణాన్ని చేస్తారు. ఈ 'విశ్వా వసు' నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత చరిత్ర గురించి తెలుసుకుందాం..

**ఉగాది ప్రాశస్త్యం**

' యుగాది' అన్న సంస్కృతిక పదం ఉచ్చరణ భేదం వలన ఉగాది అనే తెలుగుమాట ఏర్పడినది. సృష్టి ప్రభవం అయిన మొదటి సంవత్సరం నుండి చరితార్థంగా ప్రభవ అని నామకరణం చేసి అక్కడ నుండి 'క్షయ' నామ సంవత్సరం క్రమంలో 60 నామాలతో సంవత్సర గమనం కొనసాగుతుంది 'క్షయ' నామ సంవత్సరములు సమస్తమవుతుంది. కనుకనే మనం జన్మించిన మొదలు ఈ నామ చక్రం మనకు 60 సంవత్సరముల వయసుకు చేరినప్పుడు తిరిగి అదే సంవత్సరం అగుటచే షష్టిపూర్తి జరుపుకుంటాం.వేదాలను హరించిన సోమకుడు అనే రాక్షసుని వధించి శ్రీమహావిష్ణువు తిరిగి పునరుద్ధరించిన రోజున కూడా ఉగాది ప్రాముఖ్యాన్ని సంచరించుకున్నది. తెలుగు సంవత్సరం చైత్రం నుండి ఫాల్గుణ మాసం వరకు పన్నెండు మాసములు,ఆరు రుతువులుగా విభజించబడింది. సంవత్సరం పొడుగునా అనేక వడిదొడుకులు అనుభవించిన ప్రకృతిలో చెట్లు శశిర ఋతువులో ఆకులు రాల్చి జడత్వాన్ని పొందుతాయి. చైత్రమాసంలో కొత్త చిగుర్లు తొడిగి చైతన్యవంతంగా కనిపిస్తాయి. ఈ విధంగా ప్రకృతిలో సంభవించే నూతన సంవత్సరం చైత్రమాసం అందుకే ఈ మాసారంభానికి' ఉగాది' అని పేరు వచ్చిందని చెప్పుకోవచ్చు. అది మనలో కూడా నూతన ఉత్తేజాన్ని కలిగించి, ముందుకు పోవడానికి దోహదం చేస్తుంది ఉగాది పర్వదినాన అభ్యంగనము ,పుణ్యకాల సంకల్పం, ఉగాది పచ్చడి సేవనం, ధర్మకుంభం, సృష్టి క్రమ వర్ణన, కల్పాది వైవస్వత మన్మంతర వివరాలతో కూడిన పంచాంగ శ్రవణం అనే ముఖ్యమైన విధులను అనుసరించవలసిన వస్తుంది.

**అభ్యంగనము**

సూర్యోదయానికి పూర్వమే నువ్వుల నూనె తలకి పట్టించి ఉసిరిక, పెసరపిండి ,పసుపు మొదలైన వాటిని ఉపయోగించి శిర స్నానం చేయాలి .వేడి నీటి స్నానం శ్రేష్ఠం అనంతరం తిలకం దిద్దుకుని నూతన వస్త్రాలను ధరించి సంకల్పం చెప్పుకోవాలని ధర్మసింధువు తెలియజేస్తుంది. పుణ్యకాల సంకల్పం.సూర్యోదయానికి ఒక ముహూర్త కాలం 20 నిమిషాలు మాత్రమే పాడ్యమి ఉన్నా సరే ఆ రోజునే పండుగ సందర్భంగా సంకల్పం చెప్పుకొని ప్రారంభించాలి. సూర్యునికి అర్ఘ్యం ,దీపం, ధూపం ,పుష్పాంజలి సమర్పించాలి. ఈ సంకల్పంలో ముఖ్యమైన దేశం, కాలం, మనం ఉన్నటువంటి స్థలం ధ్యానించి బ్రహ్మ సృష్టి సంకల్పం సంకల్ప సిద్ధిని ధ్యానించి మనం తలపెట్టిన కార్యక్రమాలను శుభ ఫలితం ఇవ్వాలని కోరుకుంటారు. హైందవ సంకల్ప మంత్రాలకు అత్యంత ప్రాముఖ్యత ఉంది .ఈ సాంప్రదాయ కృత్యంలో ముందుగా స్మరించే శ్వేత వరాహ కల్పం అనబడే ఈ బ్రహ్మ కల్పం సంకల్పం ఇది పంచాంగ గణితమంతటికి ఆధార భూతమైనది. ప్రస్తుతం నడిచే వైవస్వత మన్మంతరం ఏడవది సూర్యుని పుత్రుడైన వైభస్వత మనువు పరిపాలన ప్రారంభమైన ఈ మన్మంతరంలో రెండు మహా యుగాలు గడిచాయి. ఏడు మనవులు ప్రారంభ స్థితులు కూడా వేదానికి ఉపాంగమైన జ్యోతిష్య శాస్త్రం వల్ల నిరూపించబడింది.

**ఉగాది పచ్చడి ఆవశ్యకత..**

ఉగాది శుభ పర్వదినం రోజున అత్యంత ముఖ్యమైన కార్యక్రమం ఉగాది పచ్చడి స్వీకరణ దీనినే పరిగడుపునే స్వీకరించాలి. షడ్రుచులు సమ్మేళమైన ఉగాది పచ్చడికి ఎంతో ప్రాముఖ్యం ఉంది .తీపి, వగరు, చేదు ,కారం, పులుపు, లవణం ఉన్న షడ్రుచులు కలసిన ఉగాది పచ్చడి మన సొంతం ఈ పచ్చడి ప్రాముఖ్యతను వర్ణించడం బహు కష్టం ఎంతోమంది కవులు పండితులు శాస్త్ర కారులు ఉగాది పచ్చడి ప్రాశస్త్యాన్ని అమోఘంగా వివరించారు. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొనే విధంగా అనుభవాలకు ప్రత్యేకగా దీనిని భావిస్తారు. ఈ పచ్చడి తయారు చేసుకోవడానికి చెరుకు ,మామిడికాయలు, వేప పువ్వు, అరటిపండ్లు, లవణం ,చింతపండు, బెల్లం పచ్చి మిరప మొదలగునవి వాడుతారు. వేప పూత లేహ్య భక్షణం సర్వ అరిష్టాలను నివారించి, సర్వ సంపదలను కలిగించే అదృష్టాన్ని వృద్ధి చేసి, దీర్ఘాయువు, వజ్రం లాంటి దేహం ప్రసాదిస్తుందని తెలియజేస్తుంది. సర్వేజనా సుఖినోభవంతు..

# నిరుపేదలకు అండగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్

**ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్‌ష్ట్ర రావు**

**మేచ రాజు పల్లి లో చిరు వ్యాపారులకు నెక్ ఆధ్వర్యంలో ఎగ్ కార్ట్స్ అందజేత**

**తొవ్వ,నెల్లికుదురు, మార్చి 29**

ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ నిరుపేదలను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా వారి సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అండగా నిలుస్తుందని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు అన్నారు. శనివారం మండలంలోని మేచరాజు పల్లి గ్రామంలో నెక్ సహకారంతో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎగ్ కార్ట్స్ ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పౌల్ట్రీ పరిశ్రమ పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని అందులో భాగంగా వరంగల్ పట్టణంలో చిరు వ్యాపారులకు 50 వేల విలువచేసే ఏ గ్ కార్ట్స్ బండ్లను 500 మందికి అందజేశారు. అందులో భాగంగానే గ్రామంలో నిరుపేదలైన ముగ్గురికి అందజేసినట్లు ఆయన తెలిపారు. స్వగ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు సహాయం అందించాలని లక్ష్యంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా సభ్యులు ఎర్రబెల్లి నవీన్ రావు, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షులు బాదావత్ సురేష్, ట్రస్టు సభ్యులు దేగల కుమార్, లబ్ధిదారులు నందకిషోర్, ఆకుల నాగరాజు, కోటగిరి రమ గ్రామస్తులు తదితరులున్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య గౌడ్**

**తొవ్వ, నెల్లికుదురు, మార్చి 29**



గ్రామాల్లో మౌలిక వసతులు కల్పినే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని ఎర్రబెల్లి గూడెంలో ఎంపీ నిధులచే మంజూరైన 5 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ మండల కార్యదర్శి సొంటి రెడ్డి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి మల్లయ్య, సీనియర్ నాయకులు కిషన్ రావు లతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాదరణ పొందుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్ ల సహకారంతో గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. గ్రామాభివృద్ధికి 5 లక్షలు మంజూరు చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్ తో పాటు నిధుల మంజూరుకు కృషిచేసిన బ్లాక్, మండల అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడియం యశోద, గ్రామస్తులు జిలకర యాకయ్య, జిలకర కరుణాకర్, జీలకర రేణుక, ధనమ్మ, తదితరులు ఉన్నారు.

# తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు ప్రియదర్శిని మేడి

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి బీమార్చి 29**



తెలుగు ప్రజలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉగాది పండగను వైభవంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ప్రియదర్శిని మేడి కోరుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆక్షాంక్షించారు. రాష్ట్రం సర్వతో ముఖి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని, తెలుగు సంస్కృతీ సంప్రదాయలు కలకాలం వర్ధిలాలన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండగను జరుపుకోవాలని ఆమె అన్నారు.

# ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి

**పిఎం ఈ జి పి నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం**



**అల్లూరి జిల్లా చింతపల్లి. తొవ్వ ప్రతినిధి.( ప్రశాంత్ ) మార్చి 29 :**

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఉన్నతికి మార్గాలను సుగమం చేసుకోవాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆ పథకం నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం చింతపల్లి మండలం రాజుపాకల గ్రామ సమీపంలో లంబసింగి ట్రైబల్ ఫార్మర్స్ ఆర్గానిక్ ప్రొడ్యూసర్ కంపెనీ కార్యాలయ భవన్ లో రాజేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములపూడి గ్రామానికి చెందిన స్వరాజ్య సంఘ్ ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ రమణ తో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన సమావేశానికి హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగుల ఉపాధి కల్పనకు భారత ప్రభుత్వం పీఎంఆర్ వై మరియు ఆర్ఇజిపి పథకాలను విలీనం చేయడం ద్వారా 2008ు 09 సంవత్సరంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పి ఎం ఈ జి పి) పేరిట నూతన క్రెడిట్ లింక్ బ్యాంక్ ఎండెడ్ రాయితీ పథకాన్ని (ఎమ్ ఎస్ ఎం ఈ) మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన నోడల్ ఏజెన్సీ ద్వారా దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు జాతీయ స్థాయిలో నోడల్ ఏజెన్సీగా ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కె వి ఐ పి) వ్యవహరిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా తయారీ రంగానికి 50 లక్షలు సేవా రంగానికి 20 లక్షల రూపాయలు రాయితీ రుణం అందించడం జరుగుతుందన్నారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ దీనికి అర్హులన్నారు. సొసైటీ చట్టం 1860 క్రింద నమోదైన సంస్థలు కో ఆపరేటివ్ సొసైటీలు, చారిటబుల్ ట్రస్టులు, పీఎంఈజీపి కింద ఒక కుటుంబానికి ఒక వ్యక్తికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. మన్య ప్రాంతంలో యూనిట్లు తక్కువగా ఉండడం వలన వాటిని పెంచుకునే ప్రక్రియలో భాగంగా మన్య ప్రాంత యువతి యువకులకు రాయితీతో కూడిన రుణాలు ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేందుకు అవకాశాలు కల్పించాలి అనే లక్ష్యంతో నేడు రాజు పాకల గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రావడం జరిగింది అన్నారు. తయారీ రంగంలో 10 లక్షల పైబడిన ప్రాజెక్టులకు సేవా రంగంలో ఐదు లక్షల రూపాయలపై పడిన ప్రాజెక్టులకు కనీసం 8వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలన్నారు. ఈ పథకంలో రుణాలు పొందాలనుకునేవారు ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు (%https://www.kviconline.gov.in/pmegpeportal చేసుకోవాలన్నారు. భౌతికంగా ఎటువంటి దరఖాస్తులు స్వీకరించ బడవన్నారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తు స్థితిని ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు ను సమర్పించిన తరువాత అందుకున్న యూజర్ ఐడి మరియు పాస్వర్డ్ ద్వారా ధ్రువీకరించవచ్చన్నారు. ఆన్లైన్ ద్వారా రాయితీ రుణానికి దరఖాస్తు చేసుకునే వారు ఇటీవలి తీయించుకున్న పాస్పోర్టు సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ, ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ తదితరులకు కుల ధ్రువీకరణ పత్రం, గ్రామీణ ప్రాంతాలలో గ్రామ జనాభా ధ్రువ పత్రం అవసరం అన్నారు. దరఖాస్తులు స్వీకరించిన తర్వాత రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పథకాన్ని అమలు చేసే ఏజెన్సీలు దరఖాస్తులను ప్రాథమికంగా పరిశీలిస్తాయన్నారు. దరఖాస్తులో పేర్కొన్న వ్యక్తిగత మరియు వాస్తవ వివరాలను పరిశీలిస్తాయన్నారు. సవివరమైన ప్రాజెక్టు నివేదికతో పాటు పరిశీలించిన దరఖాస్తులను రుణం తీసుకోవడానికి నేరుగా బ్యాంకులకు ఫార్వార్డ్ చేయబడతాయన్నారు. బ్యాంకులు క్రెడిట్ స్కోరింగ్ ప్రమాణాలకు లోబడి నిర్ణయం తీసుకుంటాయని తద్వారా భారత ప్రభుత్వం నిషేధించిన వస్తువులు, కార్యకలాపాలను కె వి ఐ సి ప్రస్తుత నిబంధనల ప్రకారం పీఎంఈజీపి క్రింద వాటిని నిషేధించినట్లు పరిగణించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఐ.బి.జె.ఐ సురేష్, లంబసింగి ఆర్గానిక్ ప్రోడక్ట్ అధ్యక్షుడు ఉల్లి నూకరాజు, పెదబరడ మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, ఎస్ వీరేంద్ర కుమార్, శ్రీనివాసరావు (గాజుల శ్రీను), రాహుల్, రాజా, సరోజ (రూతు), ఇందిర, సామాజి, చిన్నారి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# బొడ్రాయికి స్థల పరిశీలన

**యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి :మార్చి 29**



వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో శనివారం బొడ్రాయి, కట్ట మైసమ్మ కమిటీ చైర్మన్ సి.ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో బొడ్రాయి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవతల కమిటీ సభ్యులు మాట్లాడుతూ బొడ్రాయి గ్రామ దేవతగా భావింపబడుతుందని అన్నారు. గ్రామంలో జరిగే పండుగలు, శుభకార్యాలన్నిటిలో ఈ రాయి దగ్గరికి వచ్చి పూజలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కట్ట మైసమ్మ సభ్యులు జనుకల దానయ్య ,బండారు నరసింహారెడ్డి ,చిలకమర్రి కనకాచారి , పోలేపాక యాదయ్య ,పోలేపాక చెమ్మయ్య ,కళ్లెం బాల శంకర్, ఆవుల స్వామి ,ఓరుగంటి రామచంద్రం ,కొడిత్యాల లక్ష్మయ్య , జినుకల మల్లయ్య, కే లక్ష్మయ్య, ఉడత రామకోటి, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్ బిక్షపతిని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్" కాకిరాల"



**తొవ్వ, నెల్లికుదురు, మార్చి 29**

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న బోట మంచి బిక్షపతి ఇటీవలే విధి నిర్వహణలో బైక్ పైవెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి గాయాల పాలై చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కాకిరాల హరి ప్రసాదరావు ఆయన స్వగ్రామమైన నెల్లికుదురు లోనీ స్వగృహంకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకొని విధులలో చేరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి తగిన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు వెళ్లాలని సూచించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, సోమవారం మాజీ సర్పంచ్ సంపత్ టిఆర్ఎస్ ఉద్యమ నేత, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈరగాని మల్లేశం గౌడ్, నాయకులు యాకన్న, అశోక్, వీరన్న, రాజు తదితరులున్నారు.

# రామన్నపేట మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**కామ్రేడ్ రెబ్బాసు రాములుసిపిఐ జిల్లా నాయకులు**

**యాదాద్రి జిల్లాబీరామన్నపేటబీ తొవ్వ ప్రతినిధి:మార్చి 29**



రామన్నపేట మండల ప్రజలకు సూరారం గ్రామ ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు అధికారులకు పత్రిక మిత్రులకు సిపిఐ పార్టీ కార్యకర్తలకు తెలంగాణ ఉద్యమకారులకు ఉగాది శుభాకాంక్షలు .ఈ తెలుగు సంవత్సరం నుంచి మీరు మీ కుటుంబాలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని ఒక ప్రకటనలో తెలిపారు.

# హామీలను అమలు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: మార్చి 29**



రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు జనవరి 26వ తేదీ రోజే పథకాలు అమల చేస్తామని రైతు భరోసా నిధులు ఆరోజు రాత్రి విడుదల చేస్తామని చెప్పి నేటికీ మూడు నెలలైనా ఇంతవరకు రైతులందరికీ రైతు భరోసా నిధులు రాలేదు. అలాగే ఇండ్లకు సంబంధించి అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ గ్రామంలో ఎవరికీ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియనే మొదలు కాలేదు.రైతు ఆత్మీయ భరోసా భూమిలేని రైతు కూలీలందరికీ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్కరికి రైతు ఆత్మీయ భరోసా ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా రేపు వచ్చే స్థానిక ఎన్నికల్లో మరలా ప్రజలను మోసం చేయడానికి రాజీవ్ యువ వికాసం అనే కొత్త నాటకానికి తెరలేపి మరలా మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీళ్ల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,వేమవరం సుధీర్ బాబు ,ఎండి అమీర్, నాయకులు మిరియాల మల్లేశం ,రామిని లక్ష్మణ్ ,ఎండి అజాజ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, ఆవుల సత్తయ్య ,మోటే నరేష్, ఎండి మోసబ్ బాసాని, రాజు ,లవణం ఉపేందర్ ఎండి అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

**- నోముల విష్ణు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు**

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :మార్చి 29**



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని నోముల విష్ణు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం రామన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్దిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరూపితమైందన్నారు.. రాజీవ్ యువ వికాస పథకం ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు కాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చేసి ఏప్రిల్ 5 వరకూ ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలని యువతకు ఆయన సూచించారు.

# రామన్నపేట మండల ప్రజలకు పల్లివాడ గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : గంగుల వెంకటరాజీ రెడ్డి

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: మార్చి 29**



రామన్నపేట మండల ప్రజలకు, పల్లివాడ గ్రామ ప్రజలకు, వివిధ పార్టీల నాయకులకు ,అధికారులకు పత్రికా మిత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగుల వెంకట రాజిరెడ్డిఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ నూతన తెలుగు సంవత్సరం నుంచి మీరు మీ కుటుంబాలు ఆరోగ్యంగా ఆనందంగా ఆర్థికంగా ముందుకు సాగాలని కోరుకుంటూ ,రాబోయే రోజుల్లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి




**యాదాద్రి జిల్లా:రామన్నపేట :తొవ్వ ప్రతినిధి :మార్చి 29**

రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల రాజమల్లయ్య మరణించగా అతని యొక్క ఇంటి వద్ద శనివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది అలాగే బాచుపల్లి గ్రామంలో బొక్క పూలమ్మ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది .ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,వేమవరం సుధీర్ బాబు, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ,సింగిల్ విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్ రెడ్డి ,నాయకులు మారోజు అనంత చారి ,పులిపలుపుల వీరస్వామి మిర్యాల మల్లేశం, మామిళ్ల అశోక్ ,గర్దాస్ విక్రమ్, బత్తిని మహేష్ ,మోటి నరేష్, ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఆవుల సత్తయ్య ,కడారి శివ, నాగరాజు ,అశోక్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి

**బహుజన ఐక్యవేదిక నేతల డిమాండ్**

**తొవ్వ, నెల్లికుదురు, మార్చి29**



భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం కోసం అశువులు బాసిన మహనీయుల త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించడం కోసం ప్రభుత్వాలు వారోత్సవాలు నిర్వహించాలని బహుజన ఐక్యవేదిక నేతలు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, తుల్ల వెంకన్న, పెరుమాండ్ల బాబు గౌడ్, ఈసంపల్లి సైదులు లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోడి చింతల రాజుకు ఐక్యవేదిక నేతలువినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. దేశ స్వాతంత్ర సంగ్రామం కోసం అమరులైన మహాత్మ జ్యోతిరావు పూలే,బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వంటి నేతలకు వారోత్సవాలను నిర్వహించాలన్నారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అదేవిధంగా బహుజనులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నేతలు హరీష్, రవి, వివేక్, అశోక్ తదితరులున్నారు.

# హామీలను అమలు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: మార్చి 29**

రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు జనవరి 26వ తేదీ రోజే పథకాలు అమలు చేస్తామని రైతు భరోసా నిధులు ఆరోజు రాత్రి విడుదల చేస్తామని చెప్పి నేటికీ మూడు నెలలైనా ఇంతవరకు రైతులందరికీ రైతు భరోసా నిధులు రాలేదు. అలాగే ఇండ్లకు సంబంధించి అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ గ్రామంలో ఎవరికీ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియనే మొదలు కాలేదు.రైతు ఆత్మీయ భరోసా భూమిలేని రైతు కూలీలందరికీ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్కరికి రైతు ఆత్మీయ భరోసా ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా రేపు వచ్చే స్థానిక ఎన్నికల్లో మరలా ప్రజలను మోసం చేయడానికి రాజీవ్ యువ వికాసం అనే కొత్త నాటకానికి తెరలేపి మరలా మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీళ్ల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,వేమవరం సుధీర్ బాబు ,ఎండి అమీర్, నాయకులు మిరియాల మల్లేశం ,రామిని లక్ష్మణ్ ,ఎండి అజాజ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, ఆవుల సత్తయ్య ,మోటే నరేష్, ఎండి మోసబ్ బాసాని, రాజు ,లవణం ఉపేందర్ ఎండి అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి

## బహుజన ఐక్యవేదిక నేతల డిమాండ్

**తొవ్వ, నెల్లికుదురు, మార్చి29**

భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం కోసం అశువులు బాసిన మహనీయుల త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించడం కోసం ప్రభుత్వాలు వారోత్సవాలు నిర్వహించాలని బహుజన ఐక్యవేదిక నేతలు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, తుల్ల వెంకన్న, పెరుమాండ్ల బాబు గౌడ్, ఈసంపల్లి సైదులు లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోడి చింతల రాజుకు ఐక్యవేదిక నేతలువినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. దేశ స్వాతంత్ర సంగ్రామం కోసం అమరులైన మహాత్మ జ్యోతిరావు పూలే,బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వంటి నేతలకు వారోత్సవాలను నిర్వహించాలన్నారు. బహుజనుల బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అదేవిధంగా బహుజనులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నేతలు హరీష్, రవి, వివేక్, అశోక్ తదితరులున్నారు.

# బయ్యారంలో నూతన ట్రాన్స్ఫార్మర్లకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం.

**తోవ్వ,బయ్యారం,మార్చ్ 29.**




మండలంలో వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ,కరెంటు కష్టాలు స్తానికులకు లేకుండా విద్యుత్ ఎస్సీ జే.నరేష్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని మాట్లాడుతూ రైతులకు,గృహ వినియోగదారులకు ఎటువంటి విద్యుత్ అసౌకర్యం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.మండలంలో వినియోగదారులు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు.విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ విద్యుత్ అధికారులను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. మండలంలో మునుపెన్నడు లేని విధంగా అన్ని కాలనీలకు త్రీఫేస్ కరెంటు విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా విద్యుత్ సిబ్బంది మరమ్మత్తులు పనులుచేయటంపై ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.కట్టుగూడెం,బయ్యారంలో గాంధి సెంటర్,జగ్గు తండ పరిసర ప్రాంతాలలో నూతనంగా విద్యుత్ ట్రాన్ఫార్మర్లను అమర్చి వాటికి ప్రారంభోత్సవం కావించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ డిఈ విజయ్ కుమార్, ఏడిఈ రమేష్,ఏఈ సుమన్,విద్యుత్ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువనే నిచ్చేనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చు

## -సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్



**తోవ్వ,బయ్యారం,మార్చ్ 29.**

ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై బయ్యారం కేజీబీవీలో ప్రేరణ సదస్సులో ఒక మనిషి యొక్క శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు ప్రవర్తనలతో ఉన్న సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చునని,విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక - పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని,విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ సూచించారు. శనివారం నాడు బయ్యారం కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ నీలిమ అధ్యక్షతన జరిగిన ప్రేరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులతో పాటు స్కాలర్ షిప్ అందించే పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఉచితంగా పరీక్షలకు దరఖాస్తు చేయడం మొదలు వారికి ఉచితంగా ఆన్లైన్ క్లాసులు, గైడెన్స్ అందించి విజయం సాధించడానికి తోడ్పడుతున్నామని తెలిపారు. విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 ను సంప్రదించాలని తెలిపారు.విద్యార్థులు చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, ఆందోళనను అధిగమించే సూత్రాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజలతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**తొవ్వ, నర్సింహులపేట, మార్చి. 29**



మండల కేంద్రంలో ని మస్ జిదే మహబూబియా మసీదులో మండలంలోని ముస్లిం సోదరులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విందులో ప్రభుత్వం తరపున మండల తహసిల్దార్ చప్పిడి నాగరాజు, ఎంపీడీవో కిన్నెర యాకయ్య, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మాలోతు సురేష్ లు పాల్గొని ముస్లిం సోదరులు సదర్ సబ్ జహురుద్దీన్, నాయబ్ సదర్ ఇసాఖుద్దీన్, ఫేస్ ఇమామ్ నయీమోద్దీన్ లకు ఇఫ్తారు అందించి రోజా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జరుపల సుధాకర్ నాయక్, మండల ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి మహబూబ్ ఖాన్, మహమ్మద్ రఫీ, ఖాజా మైనుద్దీన్, మహమ్మద్ జాహూర్, ఇసాఖ్.., ఎస్ కే నయీమ్ పాషా, ఎండి అన్వర్, మున్వర్, ఇమ్రాన్, దస్తగిరి, వివిధ గ్రామాలకు చెందినముస్లిం సోదరులతో పాటు మండల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దాశరోజు రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎలిషాల యాకయ్య, కమటం వెంకన్న, అలువాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహులపేట మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

## ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం




**తొవ్వ, నర్సింహులపేట, మార్చి. 29**

తెలంగాణ ప్రభుత్వం గోర్ గోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చినందుకు నర్సింహులపేట మండల కేంద్రంలో శనివారం ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దస్రు నాయక్, అధ్యక్షతన గిరిజనులు అంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రనాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, చిర్ర సతీష్, రేఖ అనిల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,

## ఎస్సారెస్పీ జలాలు అందించినందుకు ఆయకట్టు రైతుల కృతజ్ఞతలు



**తొవ్వ, నెల్లికుదురు, మార్చి 29**

అన్నదాతలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండలం మడిపల్లి నెల్లికుదురు మండలంలోని రామన్నగూడెం, కాచికల్ గ్రామాల ఆయకట్టు రైతులు ఎస్సారెస్పీ జలాలు పంట పొలాలకు అందించినందుకు గాను వారికి వరి కంకులు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నదాతల కళ్ళల్లో కన్నీళ్లు చూడకుండా ఉండడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అవాకులు సేవకులు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు. అప్పుల రాష్ట్రంగా మార్చిన బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం జరిగిందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ దేశంలోనూ రాష్ట్రంలోని అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రామన్నగూడెం కాచికల్ గ్రామాల రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎస్సారెస్పీ జలాలు రావడానికి కృషి చేసిన తమతో పాటు మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ఆకుతోట సతీష్, నల మాస సంపత్ గౌడ్, ఎన్ రామలింగం , కాసం సుధాకర్ రెడ్డి తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శాంతి ర్యాలీని జయప్రదం చేయండి




**అల్లూరి జిల్లా చింతపల్లి. తొవ్వ ప్రతినిధి. ( ప్రశాంత్ ) మార్చి 29 :**

దేవుని సేవకులు రెవ. డాక్టర్. ప్రవీణ్ కుమార్ పగడాల మరణం క్రైస్తవ సమాజానికి తీరనిలోటని క్రైస్తవ మత పెద్దలు అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి, జీకే వీధి మండలాల పాస్టర్ ఫెలోషిప్ నాయకులు, షారోన్ బృందం సభ్యులు, ఆయా ప్రాంతాల్లో సేవ చేస్తున్న తోటి దైవజనులందరికి క్రైస్తవ సమాజానికి మంచి కలగాలని కోరుకుంటూ ఈ 24 నా మరణించిన దైవజనులు పగడాల ప్రవీణ్ మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటుగా భావిస్తూ ఈనెల 31న సోమవారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన శాంతి యుత ర్యాలీలో చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాలతో పాటు జి.మాడుగులలో సేవ చేస్తున్న దైవజనులు, సంఘ పెద్దలు హాజరై శాంతియుత ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్రైస్తవ పెద్దలు కోరారు. ఎక్కడో, ఎవరికో జరిగిందని పొరపాటున భ్రమ పడవద్దని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే క్రైస్తవ సమాజమంతా క్రైస్తవ సమాజానికి సంఘటితం కావాలని, క్రైస్తవ సమాజం నుంచి ఒక సందేశం ప్రభుత్వానికి వినిపించడానికి ఐక్యతగా రావలసిందిగా చింతపల్లి మరియు జీకే వీధి క్రైస్తవుల కోరడమైనది. ఈ విషయం ప్రతి దైవజనుడు, క్రీస్తు సేవకులు , ప్రవీణ్ ప్రగడల అభిమానులు అధిక సంఖ్యలో హాజరై శాంతియుత ర్యాలీని జయప్రదం చేయాలని. అల్లూరి జిల్లా పాస్టర్స్. క్రైస్తవ సంఘంలు. మరియు షారోన్ టీం క్రైస్తవ సమాజానికి. పిలుపునిచ్చారు.

# రంజాన్ మాసం పవిత్రతకు సహనానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొవ్వ ,ప్రతినిధి మార్చ్ 29:**



రంజాన్ మాసం పవిత్రతకు, సహనానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ఈ నెలలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలతో తమ ఆత్మశుద్ధిని పెంపొందించుకుంటారని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు . శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో భాగంగా తోఋరు పట్టణంలో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంజాన్ మాసం పవిత్రతకు, సౌభ్రాతృత్వానికి ప్రతీక. అని . అలాంటి మాసాన్నిప్రత్యేకంగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు మార్గం వేస్తున్నాయని . మతాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి, ఒకటిగా ఉండే దిశగా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి" అనిపిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు . ప్రజల సమస్యలు పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, అందరికీ ఉపయోగ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.పలువురు ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విందులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, మతపెద్దలు, తదితరులు, పాల్గొన్నారు

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

## జిల్లా వైద్య అధికారి పదవి విరమణ కార్యక్రమాలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్




**తొవ్వ ,మహబూబాబాద్ ,మార్చ్ 27 9:**

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని పేదలకు నిస్వార్థమైన సేవలందించినప్పుడే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు.. శనివారం మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సేవలందించి పదవీ విరమణ చేస్తున్న సన్మానోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి డాక్టర్ మురళీధర్ అంచలంచలుగా ఎదిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా సేవలు అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు.మరోక ఆత్మీయ అతిథి రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ , పదవి విరమణ మహొత్సవానికి వచ్చి ఘనంగా సన్మానించి మాట్లాడుతూ, మానవసేవయే మాధవ సేవ అని పేర్కొంటూ మురళీధర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వము ఈ జిల్లాలో వైద్యాధికారులుగా పని చేసిన డాక్టర్ హరీష్ రాజ్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ అంబరీష్, డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర రావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ సుధీర్ రెడ్డి , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డిప్యూటీ డెమో ప్రసాద్, కేవి రాజు, పురుషోత్తం, శారద, గీతా హెల్త్ ఎడ్యుకేటర్లు, శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## మనలో సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది

## దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న

## ఎంపీ బలరాం నాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్



**తొవ్వ,మహబూబాబాద్ ,మార్చ్ 29:**

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎంపీ బలరాం నాయక్ మహబూబాబాద్ శాసనసభ్యులు డా.మురళీ నాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో తసీల్ధార్ కార్యాలయంలో వద్ద మైనారిటీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి పాల్గొన్నారు....అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షవిరమింప చేశారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ:-..రంజాన్ మాసం పవిత్రమైన మాసం అని ఈ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.,ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు....అనంతరం రోజ ఉంటున్న వారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి భక్తులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా విందు వడ్డించారు...ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకురంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖలీల్

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
ఆదివారం 30 మార్చి 2025 | పేజీలు 2

## హాఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా

### బెట్టింగ్ నిర్వహిస్తున్న దంపతుల అరెస్ట్

**హైదరాబాద్,మార్చి 29:** హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్ఓటి పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాడిశెట్టి అజయ్, అతని భార్య సంధ్య కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా, ఏకంగా 40 లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.

# పండగ పూట సన్నబియ్యం

### నేడు హుజూర్‌నగర్‌లో ప్రారంభించనున్న సీఎం

**50 వేల మందితో సభ.. ఏర్పాట్లను పరిశీలించిన ఉత్తమ్**

**ఏప్రిల్ నుంచి 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ**



**నల్లగొండ/హుజూర్‌నగర్, మార్చి 29:** రేషన్‌కార్డులు కలిగిన పేదలకు ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే పథకం ఉగాది పండుగ రోజు శ్రీకారం చుట్టుకోనుంది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఇందుకు వేదిక కానుంది. ఆదివారం సాయంత్రం ఇక్కడ నిర్వహించే సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకోసం పట్టణంలోని వై-జంక్షన్ నుంచి రామస్వామిగుట్టకు వెళ్లే దారిలో సన్నబియ్యం ప్రారంభోత్సవ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సభకు హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల నుంచి సుమారు 50 వేల మందిని తరలించేలా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్‌తో కలిసి హెలికాప్టర్‌లో హుజూర్‌నగర్‌లోని రామస్వామిగుట్ట వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు.







## అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు

**హైదరాబాద్,మార్చి29:** మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణియంచారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌వివిఎస్ రెడ్డి శు భవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే.



# ఏప్రిల్ 09 న "రాంజీ గోండ్" 165 వ వర్ధంతి నీ ఘనంగ నిర్వహించాలి

## తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్

**కొత్తగూడ మార్చి 29:** కొత్తగూడ : ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ"మండల కమిటీ సమావేశం కొత్తగూడ గ్రామ పంచాయతీ ఆవరణం లో నిర్వహించడం జరిగింది. తుడం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ మాట్లడుతూ ఏప్రిల్ 09 న "రాంజీ గోండ్" 165 వ వర్ధంతి నీ ప్రతి ఆదివాసీ గూడెం లో నిర్వహించలని కార్యక్రమం లో దొర పటేల్, గ్రామస్థులు, యువతీ యువకులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.1857 భారత ప్రథమ స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ ప్రాంతం కూడ భాగం అయి%శీ%ది.బ్రిటిష్ నిజం నిరంకుశ పాలనలో అందులో ముఖ్యంగ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ ప్రాంతంగా పోరాడిన గోండు వీరుడు "రాంజీ గోండ్"అంతటి పోరాట వీరుడు గురించి చరిత్ర పుటల్లోకి ఎక్కక పోవడం నేటి సమాజానికి తెలియకపోవడం శోచనయం.మొదటి స్వాతంత్ర సమర యోధుడు గోండ్ పరిపాలనధ్యక్షుడు గొండ్వాన రాజు రాంజీ గోండ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఆదివాసులు, గోండుల హక్కుల కోసం పోరాడిన వీరుడు. రాంజీ గోండ్ నీ ఎందుకు స్మరించు కోవాలి ?... అనేది నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉన్నది. 1857 తరువాత భారత దేశ స్వాతంత్ర%శీ% కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాధులతో పోరాటాలు చేసి బ్రిటిష్ సైన్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ గొలుసు కట్టు చెరువు నీళ్లు తాగించి ముప్పు తిప్పలు పెట్టిన దిరుడు "రాంజి".గోండ్ ల స్వయం పాలనా కోసం ఆదివాసీలపైన బ్రిటీషర్ల అత్య చారాలకు వ్యతిరేకంగ ఉద్యమించిన నాయకుడు.రెండు సార్లు ఆ కాలం లోనే అత్యాధునిక ఆయుధాలు కలిగిన బ్రిటిష్ సైన్యాన్ని ఓడించారు. నిర్మల్ లో ఉన్న కొండలు, గుట్టలు, అడవులను ఆసరాగా చేసుకొని రాంజీ బ్రిటిష్ సైన్యాన్ని ఓడించగలిగాడు.రాంజీ గోండ్ తో ముఖ ముఖిగ తలపడి ఒడి%శీ%చడం,అంతం చేయడం సాధ్యం కాదని బ్రిటిష్ వారు భావించి అప్పటి నిర్మల్ కలెక్టర్ తో కలిసి కుట్ర పన్ని రాంజీ తన వెయ్యి మంది అనుచరులతో ప్రస్తుత సొన్ ప్రాంతంలో గోదావరి నది ప్రక్కన నిద్రిస్తున్న



సమయంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం తో దొంగ చాటున పట్టు కున్నారు. ప్రస్తుత నిర్మల్ లోని ఎల్లపెల్లి, ఖురాన్ పేట్ మధ్యలో గల ప్రాంతంలో మర్రి చెట్టుకు రాంజీ గోండు తో సహా 1000 మందిని ఒక్కో ఊడకు ఒక్కొక్కరిని ఉరి తీశారు. నాటి నుండి ఆ చెట్టును వెయ్యి ఊడల మర్రి అని పిలిచేవారు. ఇంతటి చరిత్ర కలిగిన రాంజీ గోండ్ చరిత్రను చరిత్ర పుట్టలోకి ఎక్కకపోవడం నేటి తరానికి తెలియకపోవడం శోచనీయం.గోండ్ లు ఆదివాసులు కొన్ని వందల సంవత్సరాల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (1240-1750) పరిపాలన చేశారు.ఈరోజు ప్రస్తుత ప్రభుత్వాల ఆదివాసులు అడవులలో అక్రమంగా చొచ్చుకొని వచ్చారని చెబుతూ వారినీ వ్యవసాయ భూముల నుంచి,నివాస ప్రాంతం నుంచి తరిమెస్తున్నారు.వాస్తవంగా ఈరోజు అడవులు భూములు ఆదివాసులావే.వందల ఏళ్ళ కిందటే ఇక్కడి ఆదివాసీ బిడ్డలకు పోరాట పాఠాలు నేర్పిన వీరుడు"రాంజీ గోండ్". 1857 లో ఉత్తర భారత దేశం లో ప్రారంభమైన ప్రథమ స్వాతంత్ర సంగ్రామాన్ని ఈ నెల మీద నడిపిన గోండ్ వీరుడు "రాంజీ గోండ్"ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యులు ఈసం వెంకన్న, మ%శీ%కిడి సతీష్, ఎట్టి మధు పాల్గొన్నారు.

# ఉగాదివేళ నవసంకల్పానికి నాంధి పలకాలి




**తొర్రూరు, మార్చి 29**

ఉగాది పర్వదినం సందర్భంగా నవ సంకల్పానికి నాంది పలకాలని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని పాటి మీది ఆలయంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగాన్ని బ్రాహ్మణ ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విశ్వా వసు నామ సంవత్సరం ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుందని తెలిపారు. ఉగాది లో ముఖ్యమైనది షడ్రుచుల సమ్మేళనం అని, జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను ఒకే విధంగా స్వీకరించాలని విషయాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. ఉగాది నాటి ఆచారాల్లో పంచాంగ శ్రవణం ముఖ్యమైనదని, సంవత్సరంలో జరగబోయే శుభాశు భాలు, లాభనష్టాలు, ఆదాయ ఫలితాలు, వర్షపాతం, పంటలు, వ్యక్తుల జాతక ఫలితాలు, అనేకానేక విషయాలు పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చన్నారు.బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏటా ఉగాది పంచాంగాన్ని ప్రజల ముందుకు తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, తొర్రూరు మండల బ్రాహ్మణ సమితి అధ్యక్షులు ఓలేటి లక్ష్మీణాచార్యులు, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లావజ్జుల రమేష్ శర్మ, వేన్నప్ప మోహన్ శర్మ, వివి శర్మ, అడ్లూరి సోమేశ్వర శర్మ, అలహరి శ్యాంసుందరాచార్యులు, కాటూరి కృష్ణమాచార్యులు, గోవర్ధనం రామాచార్యులు, రేణిగుంట్ల శివశర్మ,, కైంకర్యం క్రాంతికుమార్ ఆచార్యులు, కురికాల శేషు, అన్నా వజ్జుల రాంబాబు పాల్గొన్నారు.

# ప్రాణాపాయస్థితిలో ఉన్న పేషంట్‌కి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న వంగూరి రణధీర్

**గార్ల,మార్చి 29**

గార్ల మండలం కు చెందిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సోషల్ మీడియా కన్వీనర్ వంగూరి రణధీర్ ఖమ్మం శ్రీ సాయి మారుతి హాస్పిటల్ లో శనివారం పేషెంట్ మంచాల తేజ కు డయాలసిస్ కొరకు రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు.రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా 743వ రక్త దానం కు సహకరించి తన వ్యక్తి గతంగా 12వ సారి %ూ%ంబ్లడ్ రక్తదానం చేశారు.అదే విధంగా ప్రతి మూడు నెలలకోసారి మానవత్వం దృక్పథంతో మానవత్వం చలించి ప్రాణప్రాయ స్థితిలో ఉన్న పేషంట్ కి రక్తదానం చేస్తారు.ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ యావత్ తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఎక్కడైనా ఎప్పుడైనా మేమున్నామంటూ రక్తదానం చేస్తూ చేపిస్తూ రెడ్ స్టార్ యూత్ ఏర్పాటుచేసిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ క్లబ్ సభ్యులు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్నారని ఈ రక్త దానం చేయడం వల్ల మనకు అనారోగ్యాలకు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని కొత్తగా రక్త దానం చేసేవాళ్ళు రక్తదానం చేసేటప్పుడు భయభ్రాంతులకు గురికావద్దని రక్తదానం చేయడం వల్ల మన వల్ల పేషంట్ కు ప్రాణం పోసిన వాళ్ళు అవుతాం అని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన సోషల్ మీడియా వంగూరి రణధీర్ కు మరియు క్లబ్ సభ్యులకు కన్వీనర్ చింత కొండలరావు కో-కన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణ అభినందనలు తెలియజేశారు.



## ఉగాది ఆగమనం నవ వసంత

# శోభకు తొలి తోరణం

(తొవ్వ ఉగాది వేడుకలు)

కుహు కుహుల కోకిల గానం తో మామిడి తోరణాల తొలి తోరణం తో
ఉగాది ఆగమన వసంతంలో ప్రకృతి కాంత ఉలికిపడి మేల్కొంటుంది
చైతన్య పానుపుపై ఒళ్ళు విరుచుకుంటు అప్పటివరకూ పరుచుకున్న
మేలిముసుగు జడత్వం వేప పూల తొలి పరిమళపు శ్వాసకు
వేనవేలుగా పగిలి పగిలి పిగిలిపోతుంది



కంటిపడవ తెరచాప విచ్చుకోగానే
చూపుల వేకువపై గున్నమావి 'పచ్చదనం'
పట్టు తివాచీయై పరుచుకున్న అనుభూతి!
గతపు సుడిగుండాల 'చింత'అంతా
కొంగొత్త 'విచారపు ఫలాన్ని ఆస్వాదిస్తూ
వింతగా పలాయన మంత్రపఠనం పఠిస్తుంది!
వసంతం సంధించిన 'చెఱకు'వింటి బాణం
అంతరంగ కేంద్రానికి లక్ష్యమై
తనువంతా సుమధురామృతకలశమౌతుంది!
ఒక్కొక్క సోపానపు అధిరోహణంలో
జీవనమాధుర్యపు అనుభూతుల 'తీపి'
జ్ఞాపకాల కావ్యానికి తొలిపీఠిక అవుతుంది!
అనురాగపు ఆత్మీయానుబంధాల
కుటుంబసౌధపు గవాక్షాన
మమ'కారపు' మాధుర్యంతో
సమాజ సహజీవనం పులకిస్తుంది!
ఉదాత్త మానవజన్మకు 'ఉగాది పచ్చడి' ప్రసాదమై పరిపూర్ణత
సిద్ధిస్తుంది!!

**సేకరణ :రాజేంద్రప్రసాద్**
**జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి**
**మహబూబాబాద్ జిల్లా**